ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది.
2. అంకుర పరిశ్రమ 'గెలాక్సీ స్పేస్' 'మిషన్ దృష్టి' ఉపగ్రహాన్ని ఈ రోజు విజయవంతంగా ప్రయోగించడంతో భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది,
3. ఎల్‌పిజి అక్రమ నిల్వలు, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని పెట్రోలియం, ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది.
4. Ipl క్రికెట్ లో అహ్మదాబాద్‌లోని గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. మ్యాచ్ కొద్దిసేపట్లయి ప్రారంభమవుతుంది.

**COUNTING**

పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం,కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు జరగనుంది, దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అస్సాంలోని మొత్తం 126 సీట్లు, కేరళలోని 140 సీట్లు పుదుచ్చేరిలోని 30 సీట్లకు ఏప్రిల్ 9వ తేదీన ఓటింగ్ జరిగింది. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడతగా 152 సీట్లకు ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో రెండో దశ కింద 142 నియోజకవర్గాలకు గత నెల 29న ఓటింగ్ జరిగింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు రాష్ట్ర వ్యాప్తంగా 77 కేంద్రాల్లో ప్రారంభం కానుంది. మొత్తం 294 సీట్లలో రేపు 293 అసెంబ్లీ నియోజకవర్గాలకు మాత్రమే కౌంటింగ్ జరుగుతుంది. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద జిల్లా పోలీసులు, రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాల మోహరింపుతో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మొత్తం 200 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించారు. ఈ ప్రక్రియ అంతా రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారుల నియంత్రణలో ఉంటుంది. అలాగే అబ్జర్వర్లు పోలీస్ అబ్జర్వర్లు కూడా పర్యవేక్షిస్తారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ఒక సీనియర్ ఐపిఎస్ అధికారిని పోలీస్ అబ్జర్వర్‌గా

నియమించడం ఇదే తొలిసారి. కౌంటింగ్ ప్రక్రియను సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ మైక్రో అబ్జర్వర్లతో కూడిన బృందం నిర్వహిస్తుంది. సూపర్వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్లు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులై ఉంటారు, మైక్రో అబ్జర్వర్ మాత్రం తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ లేదా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (PSU) ఉద్యోగి అయి ఉండాలి. కేంద్ర ఎన్నికల సంఘం ఫాల్టా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలను రద్దు చేసినందున, అక్కడ మే 21న తిరిగి పోలింగ్ నిర్వహించి, మే 24న ఓట్లను లెక్కిస్తారు. అందుకే రేపు పశ్చిమ బెంగాల్‌లోని 293 నియోజకవర్గాలకు మాత్రమే ఓట్ల లెక్కింపు జరగనుంది.

NSD

**KERALAM – COUNTING:**

కేరళలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 140 కౌంటింగ్ కేంద్రాల్లో తుది విడత సన్నద్ధతను ఉన్నతాధికారులు సమీక్షించారు. లెక్కింపు ప్రక్రియ సజావుగా క్రమబద్ధంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల లోపల వెలుపల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారులతో సహా సిబ్బంది అందరూ కొత్తగా ప్రవేశపెట్టిన క్యూఆర్ (QR) కోడ్ కలిగిన ఫోటో గుర్తింపు కార్డులను తప్పనిసరిగా ధరించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే, కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించడానికి మూడు అంచెల భద్రతా వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చింది.

NSD

**TN – COUNTING:**

తమిళనాడులో రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుజాగ్రత్త చర్యగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు బహిరంగ ప్రదేశాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సన్నద్ధం కావడానికి అన్ని పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించాయి. కాగా, కౌంటింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆరోపిస్తూ డీఎంకే (DMK) టీవీకే (TVK) పార్టీలు ఎన్నికల సంఘానికి లేఖ రాశాయి; రేపు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాయి. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే.

NSD

**MISSION DRISHTI:**

బెంగళూరుకు చెందిన స్టార్టప్ 'గెలాక్సీ స్పేస్'తన ప్రతిష్ఠాత్మక ఉపగ్రహం 'మిషన్ దృష్టి'ని ఈరోజు స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడంతో భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఒక

ప్రధాన మైలురాయిని చేరుకుంది. 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి', ఒక ప్రైవేట్ భారతీయ సంస్థ నిర్మించిన అతిపెద్ద ఉపగ్రహం కావడం విశేషం. ఇది అంతరిక్ష సాంకేతికతలో సరిహద్దులను చెరిపివేస్తున్న నవతరం స్టార్టప్‌ల సరసన గెలాక్సీ స్పేస్‌ను నిలబెట్టింది. గెలాక్సీ చేపట్టిన 'మిషన్ దృష్టి', ప్రపంచంలోనే మొట్టమొదటి ఆప్టో-సార్ ఉపగ్రహం భారతదేశంలో ప్రైవేటుగా నిర్మితమైన అతిపెద్ద ఉపగ్రహ ప్రయోగం విజయవంతంగా కావడం భారత అంతరిక్ష ప్రయాణంలో ఒక గొప్ప విజయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కొనియాడారు.

NSD

**FACT CHECK**

ఈ ఏడాది చివరి నాటికి ఆధార్ కార్డు రూపం మారిపోతుందని, అందులో కేవలం ఫోటో  క్యూఆర్ (QR) కోడ్ మాత్రమే ఉంటాయని వస్తున్న వార్తలను సోషల్ మీడియా పోస్టులను ఎలక్ట్రానిక్స్  ఐటి మంత్రిత్వ శాఖ ఈరోజు ఖండించింది. అటువంటి మార్పులు చేసే ఆలోచన ఏదీ లేదని మంత్రిత్వ శాఖ తన వివరణలో స్పష్టం చేసింది.

NSD

## GOVT-WEST ASIA:

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఇంధన సరఫరా, సముద్రయాన కార్యకలాపాలు భారతీయ పౌరులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. LPG అక్రమ నిల్వలు,  నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని పెట్రోలియం,  ఖనిజ  వాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది. నిన్నటి వరకు దేశవ్యాప్తంగా 1,900కు పైగా దాడులు నిర్వహించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆన్‌లైన్ ఎల్‌పిజి సిలిండర్ బుకింగ్‌లు 99 శాతానికి పెరిగాయి. సుమారు 47.4 లక్షల సిలిండర్ల బుకింగ్‌లకు గాను దాదాపు 47 లక్షల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్లను పంపిణీ చేశారు. 46,313 మెట్రిక్ టన్నుల భారతీయ ఎల్‌పిజి సరుకుతో వస్తున్న మార్షల్ ఐలాండ్స్ జెండా కలిగిన 'ఎంటీ సర్వశక్తి' నౌక నిన్న హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది.  ఈ నౌక ఈ నెల 13న విశాఖపట్నం చేరుకోనుంది.

**NSD**

## EVE OPEC PLUS- OIL OUTPUT:

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య, జూన్ నెలలో చమురు ఉత్పత్తి లక్ష్యాలను

పెంచడానికి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ సూత్రప్రాయంగా అంగీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నిష్క్రమణ తర్వాత ఈరోజు జరిగిన మొదటి వర్చువల్ సమావేశంలో వచ్చే నెలలో రోజుకు సుమారు 1,88,000 బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని పెంచడానికి ఏడు ఒపెక్ ప్లస్ దేశాలు అంగీకరించాయి. యూఏఈ వైదొలిగిన తర్వాత, ఇరాన్‌తో కలిపి ఒపెక్ ప్లస్‌లో ప్రస్తుతం 21 మంది సభ్యులు ఉన్నారు.

NSD

**AC FIRING DELHI**

ఢిల్లీలోని షాదరా లో వివేక్ విహార్ ప్రాంతంలోని ఒక నాలుగు అంతస్తుల భవనంలో ఈ ఉదయం సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఎయిర్ కండిషనర్ (AC) పేలుడు కారణంగా ఈ మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. 14 అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ అగ్నిప్రమాద ఘటనలో ప్రాణనష్టం పట్ల ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రధాని మోదీ ప్రకటించారు.

NSD

## DAY IMD-WEATHER:

ఈరోజు ఈశాన్య భారతదేశం, కేరళ, మాహె, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఛత్తీస్‌గఢ్ తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, బీహార్, ఒడిశా, కేరళ, పంజాబ్, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే నెలకొనే అవకాశం ఉంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో రేపటి వరకు వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని ఐఎండి పేర్కొంది.

NSD

## MADAME TUSSAUDS - INDIA EXHIBITION:

లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ తన ప్రధాన కార్యాలయంలో సినిమా  క్రికెట్ ప్రపంచానికి చెందిన ప్రముఖుల మైనపు విగ్రహాలతో "ఐకాన్స్ ఆఫ్ ఇండియా" పేరుతో ఒక కొత్త ప్రదర్శనను ప్రారంభించింది. పరిమిత కాలం పాటు ఉండే ఈ ప్రదర్శనలో భారతదేశానికి చెందిన 13 మంది అగ్రశ్రేణి నటులు క్రికెటర్ల

విగ్రహాలను ఉంచారు. మే, జూన్ నెలల వరకు, సందర్శకులు అమితాబ్ బచ్చన్, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాల మైనపు విగ్రహాలను దగ్గరగా చూసేందుకు వీలుగా ఈ ప్రాంతాన్ని భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా శక్తివంతంగా తీర్చిదిద్దారు. లండన్ మేడమ్ టుస్సాడ్స్ జనరల్ మేనేజర్ స్టీవ్ బ్లాక్‌బర్న్ మాట్లాడుతూ... బాలీవుడ్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ అపారమైనదని, భారతీయ సినిమా క్రికెట్‌పై లండన్ వాసులకు ఉన్న ప్రేమ ఏటికేడు పెరుగుతోందని అన్నారు. 'ఐకాన్స్ ఆఫ్ ఇండియా' ప్రదర్శన ద్వారా అభిమానులు తమకు ఇష్టమైన తారలకు మరింత దగ్గరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలోని కొన్ని విగ్రహాలను ఇతర దేశాల్లోని మేడమ్ టుస్సాడ్స్ కేంద్రాల నుండి రుణ ప్రాతిపదికన లండన్‌కు తీసుకువచ్చారు. ఇందులో బ్యాంకాక్ నుండి విరాట్ కోహ్లీ విగ్రహం, న్యూయార్క్ నుండి ఐశ్వర్య రాయ్ విగ్రహం ఉన్నాయి.

**NSD**

**IPL-TARGET:**

ఐపీఎల్ క్రికెట్‌లో, హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, తాజా సమాచారం అందేసరికి కోల్‌కతా నైట్ రైడర్స్ **15.1** ఓవర్లలో **2** వికెట్ల నష్టానికి **134** పరుగులు చేసింది.

మరో మ్యాచ్ లో అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, గుజరాత్ టైటాన్స్ ఐదవ స్థానంలో ఉంది.

NSD

**COUNTING**

All preparations are in place for counting of votes for the Assembly elections in four states-West Bengal, Keralam, Tamil Nadu, Assam-and the Union Territory of Puducherry to take place tomorrow. Voting for all 126 seats in Assam, 140 in Keralam and 30 seats in Puducherry was held on the 9th of April. Polling for all 234-Assembly constituencies in Tamil Nadu and for the first phase in West Bengal, covering 152 seats was held on the 23rd of April. Voting for the second phase in West Bengal took place on the 29th of last month for 142 constituencies. Counting of votes for West Bengal Assembly elections will be taken up tomorrow at 77 counting centres across the state. All arrangements have been made for the counting of votes tomorrow. Out of 294 seats, counting for 293 assembly constituencies in West Bengal will be held tomorrow. Three layers security arrangements for each counting centre have been made with the deployment of District police, state police and central forces. Total 200 coys of central forces have

been deployed for the counting venues. The whole process will be under the control of Returning Officers and Assistant Returing Officers. There will be Observers and Police Observers also. This is the first time Police Observers have been assigned for the counting process who will be a Sr. IPS officer. The counting process will be managed by a team of Supervisor, Counting Assistant and a micro observer. The Supervisor and the Counting Assistant will be either a state government or central government employee and the Micro Observer must be a central government or central PSU employee. The Election Commission of India has declared the polls of Falta Assembly Constituency null and void. The repoll for the Falta Assembly will be held on 21st May and the counting will be held on 24th May. That is why counting for the 293 constituencies will be held tomorrow.

**KERALAM – COUNTING:** In Keralam, all arrangements have been completed for the counting of votes for Assembly elections. Senior officials have reviewed the final round of preparations at all 140 counting centres in Keralam. Tight security arrangements have been put in place in and around the counting venues to ensure a smooth and orderly process. Officials are scheduled to reach the counting centres by 6 a.m. tomorrow. Counting agents have been instructed to report at least one hour before the commencement of counting. The Election Commission has made it mandatory for all personnel, including Returning Officers, to carry the newly introduced QR coded photo identity cards and introduced three layer security system for entry to the counting centres.

**TN – COUNTING:** In Tamilnadu, all arrangements have been made to ensure smooth counting all over the State. Security has been strengthened around the strong rooms and at the counting centres and in public places as a preventive measure. All the parties have called for a meeting with their own polling agents to prepare for the counting process. DMK and TVK parties have written to the Election Commission alleging disruption and asked the EC to take steps to ensure law and order in the State for the counting day tomorrow. It is to be noted that the polling in the State went on peacefully in 234 constituencies. All the counting centres are fitted with CCTV cameras for monitoring. The EVMs and VVPAT have been moved from the strong rooms to the counting Centres with full security. Flag marches were held in the main places all over the State. Traffic will be diverted near the counting centres to prevent any untoward incidents.

**MISSION DRISHTI:** India's private space sector reached a major milestone as Bengaluru-based startup GalaxEye Space successfully launched its flagship satellite, Mission Drishti, aboard a SpaceX Falcon 9 today. The mission marks a significant leap for India's commercial space ecosystem, showcasing advanced indigenous innovation on a global launch platform. Weighing 190 kilogram,

Mission Drishti is the largest satellite ever built by a private Indian company, positioning GalaxEye among a new generation of startups pushing the boundaries of space technology.

**PM MISSION DRISHTI:** Prime Minister Narendra Modi today said Mission Drishti by GalaxEye marks a major achievement in India's space journey. In a social media post, Mr Modi said the successful launch of the world's first OptoSAR satellite and the largest privately-built satellite in India is a testament to youth's passion for innovation and nation-building. He congratulated the founders and the entire team of GalaxEye.

**GOVT-WEST ASIA:** Government today said that it is taking all measures to ensure energy supply, maritime operations, and support to Indian nationals, amid the evolving situation in West Asia. The Ministry of Petroleum and Natural Gas has said, enforcement actions continue across the country to curb hoarding and black marketing of LPG. The Ministry said, s of yesterday, more than 19 hundred raids were conducted across the country. Online LPG cylinder bookings across the country increased to 99 percent on industry basis yesterday and around 47 Lakh domestic LPG cylinders were delivered against bookings of around 47.4 Lakh LPG cylinders. Since March this year, about 6.04 Lakh PNG connections have been gasified and infrastructure has been created for additional 2.68 Lakh connections. Since April 3rd, PSU oil marketing companies have organized more than 10 thousand one hundred awareness camps, selling around 1 lakh 75 thousand 5Kg FTL cylinders. As of yesterday, over 3 thousand 7 hundred 5 Kg FTLs were sold through more than 130 camps. Government further informed that a Marshall Islands-flagged LPG carrier, MT Sarv Shakti carrying 46 thousand 313 MT of LPG (Indian cargo) has safely crossed the Strait of Hormuz yesterday. The vessel is expected to arrive at Visakhapatnam on the $13^{th}$ of this month. The UAE General Civil Aviation Authority yesterday announced full resumption of normal air navigation operations within UAE airspace and the lifting of temporary precautionary measures. Indian and UAE carriers are operating flights from UAE to various destinations in India. The Indian embassy in Tehran has so far facilitated movement of over 2 thousand 5 five hundred Indian nationals out of Iran through land border routes.

**EVE OPEC PLUS- OIL OUTPUT:** Amid the ongoing West Asia conflict, the Organization of the Petroleum Exporting Countries (OPEC plus) have agreed in principle to raise oil output targets for June. According to the cartel's statement released after its first virtual meeting today following United Arab Emirates exit, the seven OPEC plus countries agreed to increase oil output targets by about 1,88,000 barrels per day next month. The countries said they will continue to closely monitor

and assess market conditions to support market stability. This is the third consecutive monthly increase amid the geopolitical crisis. Last week, the UAE announced it was leaving the OPEC and OPEC plus cartels. It said the decision reflected its long-term strategic and economic vision and evolving energy profile. The exit of the UAE is expected to weaken the oil cartel at a time when the Persian Gulf countries have taken a significant hit to their exports due to the closure of the Strait of Hormuz. Following UAE's departure, OPEC plus has 21 members, including Iran.

Nine people were killed in a massive fire that broke out in a four-storey building at Vivek Vihar are of Shahdara in Delhi this morning. The blaze, believed to have been triggered by an air-conditioner blast, spread rapidly through the upper floors, trapping residents as smoke filled the structure. Fourteen fire tenders were rushed to the spot who brought the blaze under control. Vice President CP Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief at the loss of lives in the fire incident. Prime Minister Modi also announced an ex-gratia of two lakh rupees from PM's National Relief Fund to the next of kin of each deceased. The injured would be given 50 thousand rupees.

<><><>

Ministry of Electronics and IT today refuted news reports and social media posts saying Aadhaar's look may change by the end of this year to just a photo and a QR code alone. In a clarification, the Ministry said, there is no plan for any such changes.

**DAY IMD-WEATHER:** India Meteorological Department (IMD) has forecast heavy rainfall today at isolated places over North-east India, Kerala, Mahe, Sub Himalayan West Bengal, Sikkim, Tamil Nadu and Puducherry. Places over Jammu and Kashmir, Ladakh, Chhattisgarh and Coastal Andhra Pradesh are expected to experience thunderstorms and lightning today. Similar weather conditions are also likely to prevail today over parts of Haryana, Chandigarh, Delhi, Bihar, Odisha, Kerala, Punjab, and Madhya Pradesh. The Weather agency further predicted heat wave conditions today in places over Coastal Andhra Pradesh. According to IMD, Tamil Nadu Puducherry and Karaikal are expected to witness hot and humid weather conditions till tomorrow.

**MADAME TUSSAUDS - INDIA EXHIBITION (ATTN: PARIKRAMA)**

The Madame Tussauds has launched a new "Icons of India" exhibition at its London headquarters, uniting the wax models of celebrities from the world of cinema and cricket. The limited-time experience includes 13 figures of leading Indian actors and cricketers. For the month of May and June, the area has been transformed into a vibrant space inspired by Indian culture for visitors to get up

close with some of the most its iconic wax figures including Amitabh Bachchan and Sachin Tendulkar. Steve Blackburn, General Manager at Madame Tussauds London, said, Bollywood's global appeal is huge, and London's love for Indian cinema and cricket grows stronger every year. He added, with 'Icons of India' exhibition, they are bringing fans closer than ever to the stars they love. Some of the wax figures have made their journey to London on loan from other Madame Tussauds attractions, including Virat Kohli's wax figure from Bangkok and Aishwarya Rai's wax figure from New York. The High Commission of India in London described the exhibition as a celebration of cultural ties between India and the United Kingdom, highlighting the global appeal of Indian cinema and cricket.

**IPL-TARGET:** In IPL Cricket, chasing the target of 166 runs set by Sunrisers Hyderabad, Kolkata Knight Riders were ______ for _____ in overs at Rajiv Gandhi International Stadium in Hyderabad when reports last came in. Earlier, winning the toss and opting to bat first hosts were all out for 165 in 19 overs. Travis Head top scored 61 off 28 balls. While for KKR, Varun Chakaravarthy bagged three wickets, Sunil Narine and Kartik Tyagi took two wickets each and Vaibhav Arora and Cameron Green claimed one wicket each. SRH are currently placed third, while Kolkata Knight Riders are placed in eighth position. In another match, hosts Gujarat Titans will face Punjab Kings at the Narendra Modi Stadium in Ahmedabad. The match will start at 7:30 p.m. Punjab Kings continue to lead the standings. Gujarat Titans are placed at fifth position.